దివ్యాంగుల ఉద్యోగ అవకాశాల స్క్రీనింగ్ క్యాంప్‌కు 36 దరఖాస్తులు

నర్సాపూర్ 29 అక్టోబర్ (ప్రజాజ్యోతి)

మహిళా,శిశు సంక్షేమ శాఖ,మెదక్ జిల్లా బి డబ్ల్యు ఓ హేమ భార్గవి ఆధ్వర్యంలో యూత్4జాబ్స్ ఫౌండేషన్ (యూత్ 4జాబ్స్ ఫౌండేషన్)సమన్వయంతో దివ్యాంగులకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈరోజు నర్సాపూర్ రైతు వేదికలో గురువారం నాడు స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.

వివరాలు 2లో

శుక్రవారం 30 అక్టోబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:12

జిల్లా పద్మశాలి యువత అధ్యక్షులుగా పోల నవీన్ ఎన్నిక

- నూతన యువత అధ్యక్షున్ని శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే- సునీత లక్ష్మారెడ్డి

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజా జ్యోతి (కౌడిపల్లి) :

మెదక్ జిల్లా పద్మశాలి సంఘం యువత అధ్యక్షులుగా నూతనంగా ఎంపికైన కౌడిపల్లి గ్రామానికి చెందిన పోల నవీన్ కుమార్ ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బుధవారం కౌడిపల్లి మండలం తునికి లో ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, యువతకు ఉపాధి కల్పన, ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

వివరాలు 2లో

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరాలి: అదనపు ఎస్పీ - విక్రాంత్ కుమార్ సింగ్

02

రీ సర్వేపై ఎలాంటి అపోహలొద్దు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, - ఏక్లాస్‌పూర్‌లో భూభారతి భూముల రీ సర్వే గ్రామసభ.

టేక్మాల్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)

గ్రామంలో చేపట్టే భూభారతి రీ సర్వేపై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ఏక్లాస్‌పూర్ గ్రామంలో నిర్వహించిన భూ భారతి భూముల రీ సర్వే గ్రామసభకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రీ సర్వే ద్వారా గ్రామంలోని ప్రతి రైతు భూమికి పటిష్టంగా, స్పష్టమైన హద్దులు నిర్ణయించబడతాయని తెలిపారు. ఏక్లాస్‌పూర్ గ్రామంలోని మొత్తం 718 ఎకరాల్లో ఈ సర్వే నిర్వహిస్తామని చెప్పారు.

వివరాలు 2లో

జిల్లా పద్మశాలి యువత అధ్యక్షులుగా పోల నవీన్ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

అలాగే బావి తరాలకు దిక్సూచిగా పద్మశాలి లు జిల్లా యువత అధ్యక్షులుగా పోల నవీన్ ను ఎన్నుకోవడం చాలా సంతోషకరమని ముందు ముందు మరిన్ని పదవిలో అందుకొని తనదైన శైలిలో అటు పద్మశాలీలకు, ప్రజలకు సేవలందించి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన మెదక్ జిల్లా యువత అధ్యక్షులు పూల నవీన్ మాట్లాడుతూ.. తనను జిల్లా పద్మశాలి సంఘం యువత అధ్యక్షులుగా ఎన్నుకున్నటువంటి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ పద్మశాలి కుల బాంధవులకు అలాగే ప్రజలకు తనదైన శైలిలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా తునికి మాజీ సర్పంచ్ సాయ గౌడ్, సర్పంచ్ వెంకట్ ధనలక్ష్మి, ఉప సర్పంచ్ మధు గౌడ్ లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్, నాయకులు రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, కాంతారావు, శేఖర్, కోల శ్రీనివాస్, రవి యాదవ్, ప్రవీణ్ కుమార్, శ్యాంసుందర్ రావ్, మాణిక్య రెడ్డి, అమర్ సింగ్, సందీప్, హరీష్,రామాంజనేయులు, చత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేపై ఎలాంటి అపోహలొద్దు

మొదటిపేజీ తరువాయి

ఒకవేళ ఏవైనా భూ సమస్యలు ఉంటే, సర్వేకు 60 రోజుల ముందే నోటీసులు జారీ చేసి పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులు, గ్రామకంఠం, అటవీ (ఫారెస్ట్), అసైన్డ్, చెరువులు, కుంటల భూములను సర్వే చేస్తామని, ఆ తర్వాతే పట్టా భూముల రీ సర్వే చేపట్టి ఎలాంటి భూ తగాదాలు లేకుండా తీర్చిదిద్దుతామని వివరించారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ సర్వే ఎంతో దోహదపడుతుందని, స్థానిక ప్రజలు, రైతుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని అన్నారు.వారం రోజుల్లో సర్వే ప్రారంభం: ఏడీ సర్వే కిషన్ఏడీ సర్వే కిషన్ మాట్లాడుతూ.. గ్రామంలో వారం రోజుల్లోగా రీ సర్వే పనులను ప్రారంభిస్తామని, ప్రతి భూకమతానికి పక్కాగా హద్దులు నిర్ధారించేందుకు చేపట్టే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని కోరారు.అనంతరం మెదక్ ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ.. రీ సర్వేకు సంబంధించి రైతులకు ఎలాంటి సందేహాలు లేదా సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులసీరామ్, సర్పంచ్ యశోద ఆంజనేయులు, ఉప సర్పంచ్ భూమయ్య, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల ప్రాణరక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వారి సేవలు,ధైర్యసాహసాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు పోలీసుల విధులు, వారు ఎదుర్కొనే సవాళ్లపై అవగాహన కల్పించడమే సంస్మరణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అదనపు ఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతోపాటు స్ట్రాప్‌ను బిగించుకోవాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. తమ భద్రతతోపాటు ఇంటి వద్ద తమ రాక కోసం ఎదురుచూసే కుటుంబ సభ్యుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు.అనంతరం అమరవీరుల గౌరవార్థం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగనాథ్, సీఐలు మహేష్, జార్జ్, కృష్ణమూర్తి, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉద్యోగ అవకాశాల స్క్రీనింగ్ క్యాంప్‌కు 36 దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ అవకాశాలపై ఆసక్తి కలిగిన దివ్యాంగ అభ్యర్థుల నుంచి మొత్తం 36 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అభ్యర్థుల విద్యార్హతలు,నైపుణ్యాలు, అర్హతలను పరిశీలించి,వారికి తగిన నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సంబంధిత సంస్థలు మార్గదర్శకత్వం అందించనున్నాయి. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సూపర్వైజర్లు వసుమతి సరళ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కులవివక్షకు తావులేకుండా సమానత్వ సమాజాన్ని నిర్మించాలి

- అన్ని వర్గాలకు సమాన గౌరవం కల్పించాలి - సామాజిక సామరస్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

- రాజ్యాంగ హక్కులపై గ్రామస్తులకు అవగాహన: డీఎస్పీ నరేందర్ గౌడ్

తూప్రాన్,(ప్రజాజ్యోతి) అక్టోబర్ 29:

సమాజంలో కులవివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలను పూర్తిస్థాయిలో నిర్మూలించి, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం కల్పించే దిశగా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి పౌరుడికి అవగాహన ఉండాలని, వివక్షకు తావులేని సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వపు హక్కును కల్పించిందని, కులం, మతం ఆధారంగా ఎవరిపట్లా వివక్ష చూపడం సరికాదని స్పష్టం చేశారు. చట్టాలపై అవగాహన పెంచుకోవడంతోపాటు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు.కులవివక్ష, అంటరానితనం వంటి సామాజిక దురాచారాలు సమాజ ప్రగతికి ఆటంకమని పేర్కొంటూ, వాటి నిర్మూలనకు ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు. ఎక్కడైనా పౌర హక్కులకు భంగం కలిగించే ఘటనలు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇతరుల హక్కులను గౌరవిస్తూ, సమానత్వం, సోదరభావం, పరస్పర సహకారంతో మెలగాలని పిలుపునిచ్చారు.గ్రామంలో సామాజిక సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగాలని, శాంతిభద్రతల పరిరక్షణతోపాటు గ్రామాభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కులవివక్ష, సామాజిక అసమానతలకు తావులేకుండా పరస్పర గౌరవంతో మెలుగుతూ, గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు.సమాన హక్కులు, సామాజిక న్యాయం, మానవ గౌరవం పరిఢవిల్లినప్పుడే అభివృద్ధి చెందిన సమాజం సాధ్యమవుతుందని ఈ కార్యక్రమంలో సందేశాన్నిచ్చారు.ఈ సమావేశంలో తూప్రాన్ ఎస్ఐలు వి. గంగరాజు, మధుసూదన్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, ఎస్సీ కమ్యూనిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ కులాలకు చెందిన గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగంపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన

- గ్లోబల్ స్టీల్, ఐటీసీ పరిశ్రమలను సందర్శించిన వెల్దుర్తి విద్యార్థులు

- వృత్తి విద్యకు ఆచరణాత్మక అనుభవం జోడిస్తూ ముందడుగు

వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 29:

పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పారిశ్రామిక రంగంలోని వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేలా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తి విద్యార్థులకు ప్రత్యేక అవకాశం కల్పించింది. వృత్తి విద్యలో భాగంగా గురువారం నిర్వహించిన పారిశ్రామిక సందర్శనలో 9, 10వ తరగతుల విద్యార్థులు కూచారంలోని గ్లోబల్ స్టీల్ ఇండస్ట్రీ, మనోహరాబాద్‌లోని ఐటీసీ పరిశ్రమలను సందర్శించారు.ఈ సందర్భంగా పరిశ్రమల్లో ఉపయోగించే ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరికరాలు, ముడి పదార్థాల నుంచి తుది ఉత్పత్తుల తయారీ వరకు జరిగే వివిధ ప్రక్రియలను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. ఉత్పత్తుల నాణ్యత పరిశీలన, యంత్రాల నిర్వహణ, పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల ప్రాధాన్యాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. తరగతి గదుల్లో నేర్చుకున్న అంశాలను పరిశ్రమల్లో గమనించడంతో విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానం లభించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి పారిశ్రామిక సందర్శనలు విద్యార్థుల్లో సాంకేతిక అంశాలపై ఆసక్తిని పెంచడంతో పాటు భవిష్యత్తులో వృత్తి ఎంపిక, ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధిపై స్పష్టమైన అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ప్రత్యక్ష అనుభవాల ద్వారా నేర్చుకున్న విషయాలు విద్యార్థుల ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనకు అవకాశం కల్పించి, పరిశ్రమల పనితీరును వివరించిన గ్లోబల్ స్టీల్ ఇండస్ట్రీ ఫ్యాక్టరీ మేనేజర్ ఆనంద్ జడి, మేనేజర్ శివం కారా, హెచ్‌ఆర్ సరహాకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు

తెలిపింది. అలాగే కార్యక్రమం విజయవంతానికి సహకరించిన మనోహరాబాద్ మండల విద్యాధికారి వెంకట్ స్వామి గౌడ్‌కు ధన్యవాదాలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్యతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

- కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ రైతు రక్షణ సమితి

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 29:

మెదక్ జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు మైసయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు మనోహరాబాద్‌తో పాటు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మైసయ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసి ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఎంతో భరోసా లభించేదని అన్నారు.పంటల నష్టాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నవంబర్ మొదటి వారంలో జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో గ్రామపంచాయతీల వారీగా రైతులకు గ్రామసభలు నిర్వహించి,వ్యవసాయానికి సంబంధించిన సమస్యలపై చర్చించాలని విజ్ఞప్తి చేశారు.వరి పంటతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని,ఆయా పంటలకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రతిమా సింగ్ నవంబర్ నెలలో అన్ని

గ్రామపంచాయతీల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మైసయ్య యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు అక్కమొల్ల మైసయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు అంతంగారి వెంకటేశం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్,కార్యదర్శి చందం నరేందర్,పెద్ద కొల్ల మల్లేష్,ఎల్లం యాదవ్,పరశురాములు,నారాయణ తదితర రైతులు పాల్గొన్నారు.

సంకష్టహర చవితి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన సహకారాంజనేయ స్వామి

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 29:

శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో వెలసిన శ్రీ స్వయంభూ సహకారాంజనేయ స్వామి ఆలయంలో గురువారం సంకష్టహర చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గరికతో విశేషంగా అలంక రించగా, భక్తులకు గరిక అలంకరణలో ఆంజనేయ స్వామి దర్శనమిచ్చారు. సంకష్టహర చవితిని పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గరికతో అలంకరించిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపించారు.భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి అనుగ్రహంతో సకల విఘ్నాలు తొలగి,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.సంకష్టహర చవితి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.స్వామివారి ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

జనాభా లెక్కల సేకరణ సమగ్రంగా పకడ్బందీగా నిర్వహించాలి

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజా జ్యోతి :

జిల్లాలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను సమగ్రంగా, పకడ్బందీగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.గురువారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన జనాభా లెక్కల సేకరణ (సెన్సెస్) శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, చార్జి అధికారులు ,మాస్టర్ ట్రైనర్లకు, జనాభా లెక్కల సేకరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన హౌస్ లిస్టింగ్, ఫేజ్-1 ప్రక్రియ విజయవంతంగా చేశారని అదే స్ఫూర్తితో సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. రాబోయే జనాభా లెక్కల సేకరణ దేశానికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. జనగణన ద్వారా సేకరించే వివరాలు భవిష్యత్తు ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని, ఈ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.ఈసారి

జనాభా లెక్కల సేకరణలో డిజిటల్ విధానానికి ప్రాధాన్యత ఉంటుందని, మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సదుపాయంతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు సంబంధించిన అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.మాన్యువల్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సందేహాలను పరిష్కరించాలని ఏదేని పరిష్కారానికి అవకాశం లభించని పక్షంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటి వివరాలను నిబంధనల ప్రకారం ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.జనగణన చట్టం-1948 ప్రకారం సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన వివరాలను అనధికార వ్యక్తులతోపంచుకోకూడదని, సమాచార గోప్యతకు సంబంధించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.జిల్లాలో జనాభా లెక్కల సేకరణ విజయవంతంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు(ప్రజాజ్యోతి)

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల గ్రామానికి చెందిన పటాన్ చెరు పాపయ్య, భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీకి చెందిన పసుపుల విక్రంలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి పాపయ్యకు ఒక లక్ష 25 వేల రూపాయలు, విక్రమ్ కు ఒక లక్ష 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలు వినియోగ దారులు విద్యుత్తు విషయంలో సహకరించాలి

- రైతులు ఆరుతడి పంటలు సాగు చేయడం అందరికీ శ్రేయస్కరం

- జిల్లా విద్యుత్తు శాఖ ఎస్?ఈ నారాయణ నాయక్

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్? జిల్లాలో అన్నదాతలు, గృహ విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు పొదుపుగావాడుకోవాలని...ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రైతులుఆరుతడి పంటలు వేసుకోవడం ఎంతో శ్రేయస్కరమని ఈ విషయంలో తమశాఖకుసహకరించాలని మెదక్? జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్? ఇంజనీర్? (ఎస్?ఈ) నారాయణ నాయక్? గురువారం ఒక ప్రకటనలోతెలిపారు.గురువారం విద్యుత్ వినియోగంపై ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గృహ విద్యుత్తుకు సంబంధించి వినియోగంఎంతగానోపెరిగిందని...అయినప్పటికీ డిమాండ్?కు సరిపడా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ఈ విషయంలో ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపడుతూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్?ఈ నారాయణ నాయక్? పేర్కొన్నారు. అలాగే రైతులు ప్రస్తుతం పంటలు నూర్పిళు ్లజరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మేరకు ఈ సీజన్?లో వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయడం వల్ల విద్యుత్తు వినియోగం తక్కువగా ఉంటుందని దీనివల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని వివరించారు. ప్రస్తుతం విద్యుత్తు విషయంలో ఉన్న ఇబ్బందులతో పాటు ముమ్మందు వచ్చే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అన్నదాతలు ఆరుతడి పంటలు వేసి విద్యుత్తు శాఖకు సహకరించాలని ఎస్?ఈ నారాయణ నాయక్? అన్నదాతలకు విన్నవించారు. దీనికి సంబంధించి ఇప్పటికే జిల్లాలో తమ శాఖ ఆధ్వర్యంలో సదస్సులను సైతం నిర్వహించి రైతులకు ముమ్మందు విద్యుత్తుకు సంబంధించి ఏర్పడే పరిస్థితులను వివరించడం జరుగుతోందన్నారు. రైతులు తమ శాఖకు సహకరించి ఆరుతడి పంటలను వేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటు న్నట్లుప్రస్తుతం ఇళ్ళల్లో, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లను అవసరం మేరకే వినియోగించుకోవాలని...విద్యుత్తును వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవడం ఎంతో అవసరమని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం విద్యుత్తు వినియోగం పెరిగినప్పటికీ సరిపడా సరఫరాచేస్తున్నామని ముమ్మందు కూడా రైతులు, వినియోగదారుల సహకారంతో ఇబ్బందులు లేని నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలురూపొందించా మని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్?ఈ నారాయణ నాయక్? కోరారు. ప్రస్తుతం జిల్లాలో విద్యుత్తు సబ్?స్టేషన్లతో పాటు ట్రాన్స్?ఫార్మర్లను ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు చర్యలు తీసుకోవడం, ట్రాన్స్?ఫార్మర్ల

వద్ద విద్యుత్తు తీగలు, ఫ్యూజ్?లు, ఎర్తింగ్? వైర్లను సరి చేయడం జరుగుతుందన్నారు. అలాగే తమ శాఖ సిబ్బంది విద్యుత్తు వినియోగదారులకు ఎలాంటి అవసరమున్నా వెంటనే సరి చేస్తున్నారని...రైతులు, ఇతర విద్యుత్తు వినియోగదారులు తమ శాఖ అధికారులు, సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని? విజ్ఞప్తి చేశారు.

30 తులాల బంగారం చోరీ కేసును ఛేదించినపోలీసులు

- అంతర్రాష్ట్ర ముఠా సభ్యురాలి అరెస్ట్.. 25 తులాల ఆభరణాలు స్వాధీనం

- ఫేస్‌బుక్ మెసెంజర్‌లో చోరీకి స్కెచ్.. స్విఫ్ట్, ఇన్నోవాల్లో పరార్

- ప్రతిభ కనబరిచిన పోలీసు బృందానికి రివార్డులు ప్రకటించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

బస్సు ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును నిజాంపేట పోలీసులు రట్టు చేశారని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా బస్సులో చోరీకి గురైన 30 తులాల బంగారు ఆభరణాల కేసును పోలీసులు సవాలుగా తీసుకుని ఛేదించారని, ప్రధాన నిందితురాలిని అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి సుమారు 25 తులాల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. నల్గొండకు చెందిన సూరం స్నేహ ఆగస్టు 26న రాఖీ పండుగ సందర్భంగా తన 30 తులాల బంగారు ఆభరణాలను బ్యాగ్‌లో పెట్టుకుని నిజాంపేటలోని తన తల్లిగారి ఇంటికి బయలుదేరారు. నిజాంపేట చేరుకున్న తర్వాత బ్యాగ్‌లోని నగలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితురాలిని గుర్తించారు.అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ మార్గదర్శకంలో, తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో రామాయంపేట సీఐ బి. సైదా, నిజాంపేట ఎస్ఐ బి. రాజేష్‌లతో కూడిన ప్రత్యేక బృందాలు సమర్థవంతంగా పనిచేసి సరూర్‌నగర్‌కు చెందిన మేకల సంధ్య (30)ను అదుపులోకి తీసుకున్నాయని ఎస్పీ తెలిపారు.విచారణలో నిందితురాలు తన తల్లి సతుపాటి రాధిక, బంధువు అక్షింతల సంధ్య, బండి మోజెస్, బండి దుర్గలతో కలిసి ముఠాగా ఏర్పడి చోరీకి పాల్పడినట్లు వెల్లడైందన్నారు. చోరీ అనంతరం స్విఫ్ట్ కారు (టీఎస్ 08 ఈ ఎఫ్ 6174)లో హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి ఇన్నోవా క్రిస్టా (టీజీ 07 జి 1888)లో పరారైనట్లు తెలిపారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ముఠా సభ్యులు ఫేస్‌బుక్ మెసెంజర్ ద్వారా పరస్పరం సంభాషించుకునేవారని, హైదరాబాద్, కర్నూలు, విజయవాడ, రాజమండ్రి, నిజామాబాద్, మెదక్ ప్రాంతాల్లోని బస్టాండ్లలోనూ చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు.నిందితురాలి నుంచి 4 బంగారు చైన్లు, 4 లాకెట్లు, 1 పుస్తెల త్రాడు, 13 ఉంగరాలు, 1 ప్లాటినం ఉంగరం, నల్లపూసల దండలు, కంకణాలు, గాజులు, కమ్మలు, చంపస్వరాలు, ముక్కెర, సిక పువ్వు తదితర సుమారు 25 తులాల ఆభరణాలను స్వాధీనం

చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న ఇతర నిందితులను అరెస్ట్ చేసేందుకు, మిగిలిన సొత్తును స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు.బస్సులు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు ప్రజలు తమ విలువైన ఆభరణాలు, నగదు విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, చోరీ జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కేసును వేగంగా ఛేదించి నిందితురాలిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన రామాయంపేట సీఐ సైదా, ఎస్ఐలు రాజేష్, బాలరాజ్, హెడ్ కానిస్టేబుల్ సునీత, కానిస్టేబుళ్లు రాకేశ్, భాస్కర్, నాగభూషణ్, సాజిద్, లక్ష్మణ్, రాజు, కృష్ణ, శ్రీనివాస్ నాయక్ మరియు ఐటీ కోర్ సిబ్బంది విజయ్, వెంకట్, మహేందర్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

బాలల పట్ల సున్నితంగా వ్యవహరించాలి

- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

సంరక్షణ, రక్షణ అవసరమైన బాలల పట్ల పోలీసులు సున్నితంగా, బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సూచించారు. బాలల మానసిక స్థితిగతులను అర్థం చేసుకుని, వారికి భరోసా కల్పిస్తూ న్యాయం అందించాలని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్లాన్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లో జిల్లా షీ టీమ్స్, భరోసా కేంద్రం, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏ హెచ్ టి యు)సిబ్బంది పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, జువెనైల్ జస్టిస్ (జె జె) చట్టం, పోక్సో (పి ఓ సి ఎస్ ఓ) చట్టాల నిబంధనలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. బాధిత బాలల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన రక్షణ, సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. బాలల మానసిక పరిస్థితులను అర్థం చేసుకోవడం, వారితో సానుభూతితో వ్యవహరించడం, చట్టపరమైనవిధివిధానాలను పాటించడం, బాలల రక్షణలో సంబంధిత విభాగాలమధ్యసమన్వయం వంటి అంశాలపై వర్క్‌షాప్‌లోఅవగాహన కల్పించారు. బాలలపై జరిగే నేరాల నివారణకు, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అదనపు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి, ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ రాజా శేఖర్ రెడ్డి, భరోసా, షీ టీం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రోల్ ప్లే పోటీలు

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి రోల్ ప్లే పోటీ లు నిర్వహించారు. చైల్డ్ రైట్స్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ లో భాగంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఈ పోటీ ని ర్వ హి ం చా రు జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు విలువలు, ఆరోగ్యం సమానత ,భద్రత వంటి అంశాలపై రోల్ ప్లే చేసి అందరినీ ఆకట్టుకున్నారు ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజ్ పల్లి విద్యార్థులు ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారు. రెండవ స్థానం హవేలీ ఘనపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పొందగా మూడవ స్థానం కేజీబీవీ కొల్చారం విద్యార్థులు సాధించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి రాజు మెమెంటోలు ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్నిట్లో ముందు ఉండాలని, రాష్ట్రస్థాయి రోల్ ప్లే పోటీల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి న్యాయ నిర్ణేతలు రామేశ్వర ప్రసాద్ , అంజాగౌడ్ ,స్టెలా ,వంశీకృష్ణ పాల్గొన్నారు.

చట్టం పై విద్యార్థులకు న్యాయ సేవ అవగాహన సదస్సు

- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి

జహీరాబాద్, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)

సురక్ష బచపన్ అభియాన్ లో భాగంగా బాలలకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి కృష్ణవేణి ఉన్నత పాఠశాల అల్లీపూర్ లో, షాహీన్ పాఠశాలలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ ఖలీల్, భవన్స్ పాఠశాలలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి

బ్లెస్సి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన చట్టాలపై వివరించారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో ఉండాలని ,చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువుకో వాలని, పెద్దలను తోటి వారిని గౌరవించాలని, చదువుతోపాటు సాధారణ చట్టాల పై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియజేశారు. విద్యార్థినీ లకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆలక్ష సాధనకు ఉపాధ్యాయుల సహకారం తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని సూచించారు. ఎలాంటి వ్యసనాలకు లోనుకాకుండా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినులు సెక్సువల్ ఆఫెన్సెస్ పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, ప్రొటెక్షన్ అఫ్ సెక్సువల్ ఆఫెన్సెస్ పై విస్తృతంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీలకు తాగించేది మురుగు నీళ్లేనా..? ఇదెక్కడి న్యాయం..?

- గతఐదురోజులుగాఎస్సీకా లనీవాసులకుమురుగునీరు

- పట్టించుకోని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి..

- మాజీ ఎంపీటీసీ తుడుం రామకృష్ణయ్య

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో ట్యాంకు ద్వారా ఎస్సీ కాలనీకి మంచినీటి సరఫరా చేసే పైపు లైను లీకేజీ అయి దాదాపు 5 రోజులు గడుస్తున్న పట్టించుకునే నాధుడే లేడని ఎస్సీ కాలనీ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పంచాయతీ గ్రామసభలో పైప్ లైన్ లో లీకేజీ పై దాదాపు రెండు లక్షల వరకు సర్పంచ్ ఖర్చులను చూపెట్టడం జరిగిందని అలాంటిది గత నాలుగైదు రోజులుగా మురుగునీటితో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి సర్పంచికి కాన రావడం లేదా ..? అని ఎస్సీ కాలనీవాసుడై ఉండి ఎస్సీ సర్పంచి అయి ఉండి కనీస త్రాగునీరు అందించలేనీ సర్పంచ్ గ్రామాన్ని ఏమి ఉద్ధరిస్తారు అంటూ పలువురు నాయకులు ఎస్సీ కాలనీ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీకి సరఫరా అయ్యే పైపు పగిలి తే సైకిల్ ట్యూబ్ ముక్కలను చుట్టి కాలంవెల్లదీస్తున్న దుస్థితి నెలకొందని, అలాగే పలువురు వృద్ధులు, కాలనీకి చెందినవారు అక్కడే టాయిలెట్ మరియు భయర్ భూమికి వెళ్తున్నారని దీంతో పూర్తిగా కలుషితమైన టువంటి నీటిని వాడడంతో పలు అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నాయని, అలాంటి నీటిని ఎలా తాగాలో ఎలా వాడుకోవాలో స్నానం ఎలా చేస్తామో అనే విషయాన్ని స్థానిక సర్పంచ్ కార్యదర్శి పట్టించూ కోకపోవడం దురదృష్టకరమని ఈ ఇబ్బందిని వెంటనే పూర్తి చేయని ఎడల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాచేపడతామనిహెచ్చరించారు.

శ్రీ గురుపీఠంలో ప్రత్యేక పూజలు..

భక్తులకు అన్నప్రసాద వితరణ

శివ్వంపేట,ప్రజాజ్యోతి అక్టోబర్ 29:

సంకష్టహర చవితి గురువారం సందర్భంగా గుడూరులోని శ్రీ గురుపీఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు శ్రీ దత్తాత్రేయ పంచాయతనానికి అభిషేకం,అర్చనలు నిర్వహించి, దివ్య హారతి సమర్పించారు. అదేవిధంగా శ్రీ షిర్డీ సాయిబాబాకు అభిషేకం,అర్చనలు,హారతులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ షిర్డీ సాయిబాబా మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో గురుపీఠానికి విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని గురుదేవుల ఆశీస్సులు పొందారు. గురుపీఠానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు,అన్నప్రసాద వితరణతో గురుపీఠంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

పోక్సో యాక్ట్ -2012 అంశంపై అవగాహన

అక్టోబర్ 29 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నేడు అనగా తేదీ: 29-10-2026 రోజున మెదక్ పట్టణంలోని సెయింట్ డాన్ బాస్కో ఉన్నత పాఠశాల, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికల), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మినీ గురుకులం పాఠశాలల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత్ బచ్పన్ అభియాన్ – ఏ పాన్ ఇండియా స్కూల్ అవేర్నెస్ కాంపెయిన్ లో భాగంగా “పూక్సో యాక్ట్, 2012” అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రుబీనా ఫాతిమా మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, పిల్లలను లైంగిక వేధింపులు, దాడులు మరియు దోపిడీ నుంచి రక్షించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. గుడ్ టచ్--బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు చిన్న వయస్సు నుంచే అవగాహన కల్పించాలని, ఎవరైనా అనుచితంగా తాకినా లేదా అసౌకర్యానికి గురిచేసినా వెంటనే పెద్దలకు చెప్పాలన్నారు. సైబర్ నేరాలు నేటి సమాజంలో ఒక ముఖ్యమైన సమస్యగా మారుతున్నాయని, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులకు వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంపకూడదన్నారు. ఆన్లైన్ వేధింపులు, బెదిరింపులు లేదా మోసాలు ఎదురైతే ఆధారాలను భద్రపరిచి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్సిఓ గంగారాం గారు, మెదక్ మండల విద్యాధికారి శంకర్ , ప్యానల్ న్యాయవాదులు కేఎల్ఎన్. దత్ , బి. ప్రశాంత్ , ఎస్ఐ మాణిక్ ప్రభు , ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రమోద్ జాన్ , కళ్యాణి , దీక్ష , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మనసానిపల్లిలో నిర్మాణాల దందా!

- సర్వే నంబర్ 189లో ఫామ్‌హౌస్.. - ఎకరం భూమిలో భారీ భవనాల పిల్లర్లు!

- నాలా కన్వర్షన్, పంచాయతీ అనుమతులపై నిగ్గు తేల్చేదెప్పుడు?

- గతంలో నోటీసులకే పరిమితమైన చర్యలు..

- ఇప్పుడు కార్యదర్శి హెచ్చరికలతో సరిపెడతారా?

- కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్

కొండాపూర్ ప్రజా జ్యోతి: కొండాపూర్ మండల పరిధిలోని మనసానిపల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 189లో నిర్మాణాల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. గతంలో నిర్మించిన ఫామ్‌హౌస్‌కు అనుమతులు ఉన్నాయా? ప్రస్తుతం సుమారు ఎకరం భూమిలో చేపడుతున్న భారీ భవనాల నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు పొందారా? వ్యవసాయ భూమి వినియోగ మార్పిడికి అవసరమైన నాలా కన్వర్షన్ ప్రక్రియ పూర్తయిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

నోటీసులకే పరిమితమైన గత చర్యలు!

సర్వే నంబర్ 189లో గతంలో నిర్మించిన ఫామ్‌హౌస్ విషయంలో అప్పటి పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే నోటీసుల తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారు? నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? పంచాయతీ రికార్డుల్లో ఆ భవనం వివరాలు ఎందుకు లేవు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. నోటీసులు జారీ చేయడమే కాకుండా, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఈ వ్యవహారంలో గతంలో తీసుకున్న చర్యలపై ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం కనిపిస్తోంది.

నాలా కన్వర్షన్ లేకుండానే ఆర్థిక కార్యకలాపాలా?

వ్యవసాయ భూమిలో నిర్మాణాలు, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన భూమి వినియోగ మార్పిడి అనుమతులు పొందారా? సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? అనే అంశాలు పరిశీలనకు రావాల్సి ఉంది. భూమి స్వరూపం, వినియోగం, నిర్మాణాల అనుమతులకు సంబంధించిన రికార్డులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలి. అనుమతులు లేకుండా కార్యకలాపాలు సాగుతున్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

ఎకరం భూమిలో భారీ భవనాలు.. అనుమతులు ఎక్కడ?

సర్వే నంబర్ 189 పరిధిలో సుమారు ఎకరం భూమిలో కొత్తగా భారీ భవనాల నిర్మాణానికి పిల్లర్లు వేస్తున్నట్లు సమాచారం. ఈ నిర్మాణాలకు గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా? లేక అనుమతులు పొందకుండానే పనులు చేపడుతున్నారా? అన్నది అధికారులు వెంటనే నిర్ధారించాలి. నిర్మాణ అనుమతులు లేకుండా పనులు కొనసాగుతున్నట్లు తేలితే సంబంధిత నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి. నిర్మాణ పనులపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి.

పంచాయతీ కార్యదర్శి వివరణ..

ఈ వ్యవహారంపై పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ, గతంలో నిర్మించిన ఫామ్‌హౌస్ పంచాయతీ రికార్డుల్లో లేదని, ఆ నిర్మాణం తన దృష్టికి రాలేదని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మించిన ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే, ప్రస్తుతం పంచాయతీ అనుమతులు లేకుండా పిల్లర్ల నిర్మాణం చేపడుతున్న వారికి పనులు వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఆదేశాలను పాటించకుండా పనులు కొనసాగిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

హెచ్చరికలతో సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలి!

మనసానిపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 189లో గత ఫామ్‌హౌస్ నిర్మాణం నుంచి ప్రస్తుతం కొనసాగుతున్న భారీ భవనాల పనుల వరకు సమగ్ర విచారణ చేపట్టాలి. భూమి వినియోగ మార్పిడి అనుమతులు, పంచాయతీ రికార్డులు, నిర్మాణ అనుమతులు, గతంలో జారీ చేసిన నోటీసులు, వాటిపై తీసుకున్న చర్యలను పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి విచారణకు ఆదేశిస్తారా? లేక పనులు నిలిపివేయాలనే హెచ్చరికలకే పరిమితం అవుతారా? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. నిర్మాణాలపై వాస్తవాలను బయటపెట్టి, నిబంధనల అమలులో పారదర్శకత చూపించాలని స్థానికులు కోరుతున్నారు.

పాఠశాలల స్వీపర్ల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి

- PRTU TS డిమాండ్

నర్సాపూర్ 29అక్టోబర్ (ప్రజాజ్యోతి)

మెదక్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు జూన్ 2026 నుండి జీతాలు చెల్లించకపోవడంపై ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (ౖా=ఖ ఖా) మెదక్ జిల్లా శాఖ గురువారం నాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ సుదీర్ఘ పెండింగ్ వేతనాల సమస్యను పరిష్కరించి,వారికి తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ సంఘం ప్రతినిధులు మెదక్ పార్లమెంట్ సభ్యులు (వీూ) శ్రీ రఘునందన్ రావు గారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ౖా=ఖ ఖా జిల్లా శాఖ ప్రతినిధులు మాట్లాడుతూ,పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థులకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని అందించడంలో స్వీపర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు.అలాంటి కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నెలవారీ వేతనాలపైనే ఆధారపడి జీవించే ఈ పేద కార్మికులకు సకాలంలో జీతాలు అందకపోవడం వల్ల కనీస నిత్యావసరాలను తీర్చుకోవడం కూడా కష్టంగా మారిందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ౖా=ఖ ఖా మెదక్ జిల్లా శాఖ ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల ముందు క్రింది డిమాండ్లను ఉంచింది:1.జూన్ 2026 నుండి పెండింగ్‌లో ఉన్న స్వీపర్ల వేతనాలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేయాలి.2. వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యానికి గల కారణాలను గుర్తించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.3. భవిష్యత్తులో ప్రతి నెల సకాలంలో వేతనాలు అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.ఈ మానవీయ సమస్యపై జిల్లా మరియు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడి, పేద కార్మికులకు త్వరగతిన జీతాలు అందేలా చొరవ చూపాలని ఎంపీ గారిని కోరి?

గృహ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలే ఆయుధం

- భారత్, దక్షిణాఫ్రికాలో కార్మిక ఉద్యమాలపై గీతంలో ఆతిథ్య ఉపన్యాసం

పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)

గృహ కార్మికుల హక్కులు, గౌరవం, సామాజిక భద్రతకు చట్టబద్ధమైన గుర్తింపు లభించాలంటే సంఘటిత ఉద్యమాలు కీలకమని అమెరికాలోని టఫ్ట్స్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ విజిటింగ్ ఫెలో డాక్టర్ సోనాల్ శర్మ పేర్కొన్నారు. కులం, జాతి, వర్గం, లింగ వివక్షలను ఎదుర్కొంటూ గృహ కార్మికులు తమ హక్కుల సాధన కోసం సాగిస్తున్న పోరాటాలు సామాజిక మార్పునకు దోహదపడుతున్నాయని వివరించారు.

ఉద్యమాల్లో అణగారిన వర్గాల గొంతుక

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని ఆసియా అధ్యయన కేంద్రం (సీఏఎస్) ఆధ్వర్యంలో పట్టణీకరణ, లింగం, శ్రమ (యూజీఎల్) క్లస్టర్ ఉపన్యాస శ్రేణిలో భాగంగా గురువారం 'ఇళ్ల నుంచి వీధుల వరకు: భారతదేశం, దక్షిణాఫ్రికాలో గృహ కార్మికుల ఉద్యమాలలో వ్యక్తీకరణ' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోనాల్ శర్మ మాట్లాడుతూ.. రెండు దేశాల్లో గృహ కార్మికుల ఉద్యమాలు కుల వ్యతిరేక, స్త్రీవాద, నల్లజాతి చైతన్య ప్రసంగాల ద్వారా తమ డిమాండ్లను బలంగా వినిపిస్తున్నాయని తెలిపారు. చట్టపరమైన గుర్తింపుతోపాటు సామాజిక గౌరవం సాధించేందుకు ఈ ఉద్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

హక్కుల సాధనలో సంస్థల పాత్ర కీలకం

తన విస్తృత క్షేత్ర పరిశోధన ఆధారంగా శ్రమ, వర్గం, కులం, జాతి, లింగం మధ్య ఉన్న పరస్పర సంబంధాలను ఆమె విశ్లేషించారు. ఈ అంశాలు గృహ కార్మికుల హక్కులు, గుర్తింపు కోసం చేసే పోరాటాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో వివరించారు. కార్మికుల గౌరవం, న్యాయం, సామాజిక భద్రత కోసం ప్రభుత్వాలు, కార్మిక సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవోలు) సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.కార్యక్రమాన్ని ఆంగ్లం, ఇతర భాషల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, యూజీఎల్ క్లస్టర్ సమన్వయకర్త డాక్టర్ దేబాద్రితా చక్రవర్తి, మీడియా స్టడీస్--విజువల్ కమ్యూనికేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుసాన్ కోషి సమన్వయం చేశారు.

ఘనంగా కర్ణాటక రత్న పునీత్ రాజ్‌కుమార్ 5వ వర్ధంతి

- సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన పునీత్ రాజ్‌కుమార్

కల్హేర్, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:

కన్నడ సూపర్‌స్టార్, కర్ణాటక రత్న పునీత్ రాజ్‌కుమార్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని పునీత్ రాజ్‌కుమార్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ డి. ఓంప్రకాష్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ డి. ఓంప్రకాష్ మాట్లాడుతూ.. పునీత్ రాజ్‌కుమార్ చిన్న వయసులోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. అనాథాశ్రమాల నిర్వహణ, చిన్నారులకు ఉచిత విద్య అందించడం, గోశాలల ఏర్పాటు వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు.నటుడిగానే కాకుండా గొప్ప మానవతావాదిగా, సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా పునీత్ రాజ్‌కుమార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన సేవలు, ఆదర్శాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు, ఖైసర్, విశ్వనాథ్, సురేష్ గౌడ్, శశికాంత్, వివేకానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

దళిత ఉపసర్పంచ్‌కు వేధింపులు..?

- ప్రసాద్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- దళిత సంఘాల నాయకుడు సంపత్ కుమార్

జహీరాబాద్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చెందిన దళిత ఉప సర్పంచ్ సురేష్ అలియాస్ మైసయ్యను దుర్భాషలాడుతూ పదవికి రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలపై గ్రామ సర్పంచ్ కుమారుడు కే. ప్రసాద్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకుడు కోహిర్ కౌన్సిలర్ సంపత్ కుమార్ పోలీసు ఉన్నతాధి కారులను డిమాండ్ చేశారు.దళిత ఉపసర్పంచ్‌పై వేధింపులకు సంబంధించిన ఆరోపణలను పోలీసులు పరిశీలించి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు గతం రామయ్య అనే ఒక దళిత కుటుంబం ఇల్లును అక్రమంగా ఇలానే కూల్చాటం కాకుండా తల్లి గారి పదవి అడ్డం పెట్టుకో ఇష్టాను సారంగా ప్రజలను గురిచేస్తూ గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం లేకుండా కళ్ళకన్నులను సృష్టిస్తున్న ఈ ప్రసాద్ రెడ్డి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఈ ఉద్యమం రాష్ట్రస్థాయిలో తీసుకెళ్తామని డిమాండ్ చేస్తారు.

విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన

కొండాపూర్ జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం

కొండాపూర్ ప్రజా జ్యోతి:

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి శ్రీమతి సౌజన్య సూచించారు. ఈ నెల 25వ తేదీన కొండాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సౌజన్య విద్యార్థులకు చట్టాల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, అనుమానాస్పద లింకులు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవడం వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా

వినియోగించాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎలిజబెత్, ఎస్ఐ సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

- అమీన్‌పూర్‌లో కలెక్టర్ ప్రతీక్ జైన్ పర్యటన - లేఅవుట్ బాధితులతో మాట్లాడి వివరాల సేకరణ..

- గండిగూడెంలో జీఓ 59 దరఖాస్తుల పరిశీలన

అమీన్‌పూర్(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరించారు. భూముల ఆక్రమణలు, లేఅవుట్లకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో గురువారం అమీన్‌పూర్ రెవెన్యూ పరిధిలో పర్యటించిన కలెక్టర్.. బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి, భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సర్వే నంబర్ 1064లో పరిశీలన

అమీన్‌పూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 1064లో గతంలో నారాయణరావు ఏర్పాటు చేసిన లేఅవుట్‌కు సంబంధించి బాధితులు చేసిన ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ప్రతీక్ జైన్ సంయుక్త కలెక్టర్ సంగీతతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. లేఅవుట్ వ్యవహారానికి సంబంధించి బాధితులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు తెలిపిన వివరాలను సేకరించి, ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. భూమికి సంబంధించిన అంశాలపై వాస్తవాలను నిర్ధారించేందుకు అవసరమైన వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు.

జీఓ 59 దరఖాస్తుల పరిశీలన

అనంతరం సుల్తాన్‌పూర్ రెవెన్యూ పరిధిలోని గండిగూడెం శివారులో ఉన్న సర్వే నంబర్ 330ను కలెక్టర్ పరిశీలించారు. జీఓ 59 కింద దరఖాస్తు చేసుకున్న నిర్మాణాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆయా నిర్మాణాలకు సంబంధించిన వివరాలు, దరఖాస్తుల స్థితిగతులపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిశీలన చేపట్టాలని సూచించారు.

ఆక్రమణలపై ఉక్కుపాదం

ప్రభుత్వ భూములను కాపాడేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించినట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూములకు సంబంధించిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించి, వాస్తవాల ఆధారంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అమీన్‌పూర్ తహశీల్దార్ వెంకటేశ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజుల ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు

- హాజరు కానున్న ఉజ్జయిని జగద్గురు స్వామి, వివిధ ఆశ్రమాల స్వాములు

జహీరాబాద్, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)

పట్టణంలోని శ్రీ మంగళ గౌరీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 1వ తేదీ వరకు మూడు రోజుల పాటు వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 30న ఉదయం గణపతి, పంచాచార్య అష్ట దిక్పాలక పూజ, నవగ్రహాది సర్వ దేవత హవనములు అనంతరం శ్రీ శ్రీ 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి చేతుల మీదుగా అయ్యాచార లింగ దీక్ష మంత్రోపదేశం 31 న సంగారెడ్డి జిల్లా, రాష్ట్ర అర్చక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆరుద్రోత్సవం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. నవంబర్ 1న ఉదయం 8 గంటలకు శ్రీమద్ 1008 ఉజ్జయిని జగద్గురువుల వారి రథోత్సవ ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ ఊరేగింపు స్థానిక రాచన్న మఠం నుండి సిద్దేశ్వర దేవస్థానం వరకు కొనసాగు తుందన్నారు. జగద్గురువుల ద్వార శ్రీ సిద్దేశ్వర స్వామి వారికి అభిషేకం తదనంతరం ఇష్ట లింగ మహాపూజ లక్ష బిల్వార్చనం, పాదపూజ కార్యక్రమాలు జరుగు తాయన్నారు. అనంతరం 11.30 గంటలకు ముఖ్య వక్తల ప్రవచనాలు, శివాచార్యుల అనుగ్రహ భాషణములు, జగద్గురువుల అమృత ఆశీర్వచనాలు, మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గాను శ్రీమద్ ఉజ్జయిని సద్ధర్మ సింహానాదీశ్వర శ్రీ శ్రీ 1008 జగద్గురు సిద్ధం లింగ రాజ దేశీ కేంద్ర శివాచార్య భగవత్పాద మహాస్వాముల(కర్ణాటక మధ్యప్రదేశ్ సద్ధర్మ సింహాసన మహా సంస్థాన పీఠం) దివ్య సాన్నిధ్యం, వేదుకలకు గాను బిచ్కుంద సంస్థాన మఠం శ్రీ 108 సోమలింగ శివాచార్య మహాస్వాములవారు నేతృత్వం వహిస్తారని, మొగుడంపల్లి మండలం ధనసిరి హీరేమఠం పీఠాధిపతి శ్రీ 108 వీరేశ్వర శివాచార్య విమహాస్వాముల వారి పర్యవేక్షణలో కొనసాగుతాయని వివరించారు. వీరితో పాటు తంగడపల్లి శివయోగి శివాచార్య మహాస్వామి, బర్దిపూర్ వైరాగ్య శిఖామణి శ్రీ అవధూతగిరి మహారాజ్, శ్రీ మఠం రాచయ్య స్వామి (రంజోల్) శ్రీ సిద్దయ్య స్వామి(న్యామతాబాద్) లు విచ్చేయనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు. కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తాలూకా, పట్టణ జంగమ సమాజం, జిల్లా అర్చక సంఘం,వీరశైవ సమాజం సభ్యులు తెలిపారు.

సైదాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ!

తొమ్మిది భద్రతా ఫీచర్లతో స్మార్ట్ కార్డులు..

మోసాలకు తావులేదు: సర్పంచ్ రాధిక రామ గౌడ్

పేదలకు సన్నబియ్యం అందించడమే

ప్రభుత్వ లక్ష్యం: కాంగ్రెస్ నేత ఫర్వేజ్

కొండాపూర్ ప్రజా జ్యోతి:

పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, రేషన్ బియ్యం సక్రమంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందని సైదాపూర్ గ్రామ సర్పంచ్ రాధిక రామ గౌడ్ అన్నారు. గురువారం కొండాపూర్ మండల పరిధిలోని సైదాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక రామ గౌడ్ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల్లో తొమ్మిది భద్రతా ఫీచర్లు ఉండటంతో మోసాలకు అవకాశం తగ్గుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించడంలో ఈ కార్డులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.

పేదలు పస్తులు ఉండకూడదన్నదే లక్ష్యం

సైదాపూర్ కాంగ్రెస్ నాయకుడు ఫర్వేజ్ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. పేద కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం అందించి, ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్, జీపీఏ, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, రేషన్ డీలర్ శంకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో మద్యం మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి

- నిబంధనలు ఉల్లంఘించే వైన్‌షాపుల లైసెన్సులు రద్దు చేయాలి

- 48 గంటల్లో చర్యలు తీసుకోకుంటే ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం: అబ్దుల్ రహీం

కల్హేర్, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మద్యం మాఫియా ఆగడాలు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొన్ని వైన్‌షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వైన్‌షాపులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే వాటి లైసెన్సులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అబ్దుల్ రహీం మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి 10 గంటలకే మూసివేయాల్సిన కొన్ని వైన్‌షాపులు నారాయణఖేడ్ పట్టణంలో రాత్రి 11 గంటల వరకు తెరిచి ఉంచి మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. బహిరంగంగా నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో అక్రమ బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని, కిరాణా దుకాణాలు, హోటళ్లు, పాన్‌షాపుల ద్వారా కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వైన్‌షాపుల నుంచే అక్రమంగా మద్యం సరఫరా అవుతోందని ఆరోపించారు. ఈ అక్రమ విక్రయాల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో కొందరు గొడవలకు పాల్పడుతుండటంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు బయటకు వెళ్లేందుకు భయపడే పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించే వైన్‌షాపులపై కేసులు నమోదు చేసి, చట్టప్రకారం లైసెన్సుల రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ బెల్ట్‌షాపులను పూర్తిగా అరికట్టాలని, నామమాత్రపు జరిమానాలతో సరిపెట్టకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

48 గంటల్లో చర్యలు తీసుకోకుంటే ముట్టడి

ఎక్సైజ్ ఉన్నతాధికారులు 48 గంటల్లోగా స్పందించి అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే, హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అబ్దుల్ రహీం హెచ్చరించారు. అవసరమైతే ప్రజల హక్కులు, భద్రతకు సంబంధించిన అంశాలపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గైని సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనొద్దీన్ ఖురేషి, డివిజన్ అధ్యక్షుడు ఎస్. నర్సింలు, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి శివానంద, అంబేద్కర్ పూలే సేవా సమితి నాగలగిద్ద మండల అధ్యక్షుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరం.. వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం

- ఒక ఎకరా పశుగ్రాస సాగుకు రూ.14,023 అంచనా వ్యయం

విత్తనాలు, ఎరువులు, కూలీ, కంచె తదితర ఖర్చులకు ప్రభుత్వ సహకారం

కల్హేర్. 29.అక్టోబర్ ప్రజాజ్యోతి.

ప్రత్యేక కథనం

తెలంగాణ ప్రభుత్వం గ్రామాభివృద్ధి, పశుసంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ వీబీ.- జి.రాం జి పథకం కింద పశుసంవర్ధక శాఖ ద్వారా వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమాన్ని (ఇఫడ్) ప్రోత్సహిస్తోంది. వ్యవసాయ భూమి ఉండి, నీటి సౌకర్యం కలిగిన రైతులు తమ పొలాల్లోనే నాణ్యమైన పచ్చిమేతను సాగు చేసుకునేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

అర్హులు ఎవరు?

వ్యవసాయ భూమి కలిగి, బోరు, కాలువ, చెరువు లేదా ఇతర మార్గాల ద్వారా నీటి సౌకర్యం ఉన్న రైతులు ఈ కార్యక్రమానికి అర్హులు. పశుగ్రాస సాగుపై ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు.

ఒక ఎకరాకు రూ.14,023 అంచనా వ్యయం

ఈ కార్యక్రమం కింద ఒక ఎకరంలో పశుగ్రాసం సాగు చేసేందుకు మొత్తం రూ.14,023 అంచనా వ్యయంగా పేర్కొన్నారు. ఇందులో రూ.10,472 కూలీ ఖర్చులు, రూ.3,551 మెటీరియల్ ఖర్చులు ఉన్నాయి. కంచె ఏర్పాటు, ఎరువులు, పశుగ్రాస విత్తనాలు, విత్తనాలు చల్లడం, కలుపు తీయడం వంటి పనులకు అయ్యే ఖర్చులను ఈ అంచనాలో చేర్చారు.

సాగు చేయదగిన పశుగ్రాస పంటలు

రైతులు తమ భూమి, నీటి వసతులకు అనుగుణంగా నేవియర్ గడ్డి, పశుగ్రాస మొక్కజొన్న, పశుగ్రాస జొన్న, గినియా గడ్డి, లూసర్న్ వంటి పంటలను సాగు చేసుకోవచ్చు.

పాడి రైతులకు ప్రయోజనం

పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం ద్వారా రైతులు తమ పొలాల్లోనే పచ్చిమేతను ఉత్పత్తి చేసుకోవచ్చు. దీనివల్ల బయట నుంచి పశుగ్రాసం కొనుగోలు చేసే ఖర్చు తగ్గడంతో పాటు పశువులకు నాణ్యమైన పోషకాహారం అందుతుంది. పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుంది. పశుపోషణను మరింత లాభదాయకంగా మార్చుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుంది. గమనిక: అర్హతలు, ప్రభుత్వ ఆర్థిక సహాయం, అమలు నిబంధనలు, ఖర్చుల మంజూరు వివరాలను సంబంధిత పశుసంవర్ధక శాఖ అధికారుల వద్ద నిర్ధారించుకోవాలి

బీబీపేట రామేశ్వర చెరువుకు బుంగలు.. వృథాగా పోతున్న విలువైన నీరు!

నీటి పొదుపుపై ప్రచారాలే తప్ప.. ఆచరణలో కనిపించని చర్యలు

చెరువు కట్టకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు, రైతుల డిమాండ్

కల్హేర్, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం బీబీపేట గ్రామ శివారులోని రామేశ్వర చెరువు కట్టకు బుంగలు పడటంతో చెరువులో నిల్వ ఉన్న విలువైన నీరు వృథాగా కిందకు ప్రవహిస్తోంది. చెరువు కట్టకు ఏర్పడిన ఈ బుంగల కారణంగా నీరు బయటకు వెళ్లిపోతుండటంతో గ్రామస్థులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నీటి పొదుపు, భూగర్భ జలాల సంరక్షణపై అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, మరోవైపు గ్రామ శివారులోని చెరువులో నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

చెరువు నీరు వృథా.. రైతుల్లో ఆందోళన

వర్షాకాలంలో చెరువుల్లోకి చేరిన నీరు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి, పశువుల అవసరాలకు, భూగర్భ జలాల పెరుగుదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చెరువుల్లో నీరు నిల్వ ఉండటం వల్ల చుట్టుపక్కల బావులు, బోర్లలో నీటి మట్టాలు మెరుగుపడటంతో పాటు వేసవిలోనూ కొంతమేర నీటి లభ్యతకు అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో రామేశ్వర చెరువు కట్టకు బుంగలు ఏర్పడి నీరు బయటకు ప్రవహిస్తుండటం స్థానిక రైతులను కలవరపెడుతోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, రాబోయే రోజుల్లో నీటి అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ప్రజలకు నీటి పొదుపు ప్రాధాన్యతను వివరిస్తున్నారు. ప్రతి నీటి చుక్కను కాపాడుకోవాలని సూచిస్తున్నారు. అయితే బీబీపేట శివారులోని రామేశ్వర చెరువులో నీరు వృథాగా పోతుండటంతో నీటి సంరక్షణపై చేస్తున్న ప్రచారాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల అసహనం

చెరువు కట్టకు బుంగలు పడటంతో నీరు వృథాగా ప్రవహిస్తున్న విషయాన్ని గుర్తించి సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. చెరువు నీటిని సంరక్షించాల్సిన సమయంలో నీరు బయటకు వెళ్లిపోతుండటాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోవడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపడితే నీటి వృథాను తగ్గించడంతో పాటు చెరువు కట్టకు మరింత నష్టం వాటిల్లకుండా నివారించవచ్చని పేర్కొంటున్నారు. చెరువు కట్టకు ఏర్పడిన బుంగలు చిన్నవిగా ఉన్నప్పుడే వాటిని పూడ్చివేసి పటిష్ఠమైన మరమ్మతులు చేపట్టాలని, సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరింత తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నీరు నిరంతరం బయటకు ప్రవహించడం వల్ల చెరువులో నిల్వ ఉండాల్సిన నీటి పరిమాణం తగ్గిపోవడమే కాకుండా, కట్ట బలహీనపడే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు.

తక్షణ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

సంబంధిత అధికారులు వెంటనే రామేశ్వర చెరువును పరిశీలించి, కట్టకు ఎక్కడెక్కడ బుంగలు ఏర్పడ్డాయో గుర్తించాలని గ్రామస్థులు,

రైతులు కోరుతున్నారు. అవసరమైన సిబ్బందిని పంపించి బుంగలను పూడ్చివేయడంతో పాటు చెరువు కట్టకు పటిష్ఠమైన మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నీరు వృథాగా బయటకు వెళ్లకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టి, చెరువులోని నీటిని పూర్తిస్థాయిలో సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు నీటి పొదుపుపై సూచనలు చేయడమే కాకుండా, గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల పరిరక్షణపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. విలువైన నీటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అయినప్పటికీ, నీటి వనరుల సంరక్షణలో సంబంధిత శాఖల పాత్ర కీలకమని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీబీపేట రామేశ్వర చెరువు కట్టకు తక్షణ మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని గ్రామస్థులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. చెరువు నీటిని కాపాడటంలో అధికారులు ఎంత త్వరగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.